www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక




Published from : Hyderabad | హైదరాబాద్ | సంపుటి :10 | సంచిక :168 | మంగళవారం 28 జనవరి 2025 | పేజీలు :04 | వేల : 2.00

# ఘనంగా దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం





జహీరాబాద్,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : జహీరాబాద్ పట్టణంలో ఓఫిర్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ "అగాపే సంపూర్ణ సువార్త సంఘ శాఖ" 13 వార్షికోత్సవ సందర్భంగా పాస్టర్ మార్కు బాబు ఆధ్వర్యంలో "దివ్యాంగులతో ఆత్మీయ సమ్మేళనం" అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సమ్మేళనం కు ముఖ్య అతిథులుగా పాస్టర్ క్రీస్తుదాసు మీసాల గుర్రప్ప మరియు అపోస్తులుడు అద్దంకి రంజిత్ ఓఫీర్ విచ్చేశారు.ఈ కార్యక్రమానికి "పెన్ గన్" ఎడిటర్ రాయికోడ్ నర్సింలు వసీమ,ఎన్ పి అర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నర్సింలు ప్రభలత వెంకట్ రాజ్ కుమార్, లక్ష్మణ్ ,బిస్మిల్లా, విజయలక్ష్మి మరియు అనేకులు దివ్యాంగులు చాలామంది వచ్చి, విజయవంతం చేశారు. ఇలాంటి మీటింగ్ ఇంతవరకు జహీరాబాద్ పట్టణంలో జరగలేదని మాట్లాడి వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. వీరికి శాలువాలతో సన్మానం చేయటం జరిగింది. అలాగే పట్టణంలో ఉన్న అనాధలకు దుప్పట్ల పంపిణీ మరియు భోజనం సదుపాయం కల్పించటం జరిగింది.ఈ జిల్లా నలుమూలల నుండి దివ్యాంగులు భగీరథ సునీత, అశ్వక్, ఫయాజ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# పాత పెన్షన్ కై పి ఆర్ టి యు టి ఎస్ పోరుబాట

సిర్గాపూర్,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యునైటెడ్ పెన్షన్స్ స్కీమ్ అమలు చేయాలని నిర్ణయాన్ని పి ఆర్ టి యు టి ఎస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.యునైటెడ్ పెన్షన్ స్కీమ్ కు వ్యతిరేకంగా సోమవారం అన్ని మండల కేంద్రాలలో యునైటెడ్ స్కీమ్ ను వ్యతిరేకిస్తూ మండల తహసిల్దారులకు వినతి పత్రం సమర్పించాలని రాష్ట్ర శాఖ నిర్ణయించిన మేరకు నారాయణఖేడ్ రెవెన్యూ డివిజనల్ అధికారి కి యునైటెడ్ పెన్షన్ స్కీంను రద్దుపరిచి ఓల్డ్ పెన్షన్ పునరుద్ధరించాలని నారాయణఖేడ్ పి ఆర్ టి యు టి ఎస్ అర్బన్ మరియు రూరల్ శాఖల ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించనైనది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కం పాండురంగారెడ్డి, విలేఖర్లతో మాట్లాడుతూ ఎలాంటి రక్షణ లేని యునైటెడ్ పెన్షన్ స్కీమ్ ను కేంద్రం అమలు పరుస్తూ రాష్ట్రాలు కూడా అమలు చేయాలని వచ్చిడి ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంది అనేక షరతులతో కూడిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ ను వ్యతిరేకిస్తున్నట్లు తెలియజేశారు ఒక ఉద్యోగి 30 సంవత్సరాలు తమ కుటుంబాలను త్యాగం చేసి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటే ఆర్థికపరంగా ఎలాంటి రక్షణ లేకపోవడం దురదృష్టకరమని తెలియజేశారు తాము జమ



చేసుకున్న డబ్బులను షేర్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేయడం మూలంగా అప్పటి పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదు. ఇలాంటి పెన్షన్స్ అమలు చేయడం వలన పదవీ విరమణ చేసిన ఉద్యోగికి వృద్ధాప్యంలో ఎలాంటి రక్షణ లేకుండా పోతుందని ఓల్డ్ పెన్షన్స్ కి వచ్చే వరకు పి ఆర్ టి యు టి ఎస్ విశ్రమించదని తెలియజేశారు.

# కేసీఆర్ ను కలవడానికి పాదయాత్ర






ఝరాసంగం,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : కేతకీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి జండా ఊపి పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ ఎం శివకుమార్ పాదయాత్రలో జరాసంగం యువ నాయకులు పీ ఎం ఆర్ బృందం ఆ బక్క పలచని ఉక్కుగుండెను ఒక్కసారన్న అత్తు కోవాలనున్నది, నాల్గు రోజులు పాదయాత్ర గజ్వేల్ మీదుగా ఎర్రవల్లి వరకు రాష్ట్రం సాధించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ని కలిసి నియోజక వర్గ సమస్యలు వివరిస్తా.జహీరాబాద్ ప్రాంతం గడ్డ పై ఉన్నందున సాగు కోసం రైతాంగానికి ఎత్తిపోతల పథకం కింద నీరు అందించాలని కోరుతా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలం, రైతాంగానికి రైతు భరోసా బిచ్చమేస్తున్నటు చేస్తున్న కాంగ్రెస్.రాష్ట్ర ప్రజలు మళ్ళీ కేసీఆర్ వైపు చూస్తున్నారు. జహీరాబాద్ డివిజన్ ఝ రాసంగం మండల కేంద్రం లో కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జండా ఊపి ప్రారంభించిన జహిబాద్ శాసన సభ్యులు కే.మాణిక్ రావు,ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ ఎం శివకుమార్, పాదయత్ర కు బయలు దేరిన జరాసంగం మండలం మేధపల్లి గ్రామ యువ నాయకులు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ప్రత్యేక రాష్ట్ర పోరాటం చేసి, 2018 లో తొలిసారి మేధపల్లి సర్పంచి గా ఎన్నికయ్యారు. గ్రామంలో యువకుల బృందం ఎల్లపుడూ 100 మంది చేదోడు వాదోడుగా ఉంటూ వారి ప్రోత్సాహంతో బి ఆర్ ఎస్ పార్టీ శాసన సభ్యులు మాణిక్ రావు కృషితో గ్రామంలో సి సి రోడ్లు, మురుగుకల్వాలు, పాఠశాల భవనం, గ్రామంలో రోడ్ల పక్కన చెట్ల నిర్మాణం, చేసి గ్రామంలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చేశారు, ..మళ్ళీ వచ్చే ఐదేళ్ల బిఆర్ఎస్ పార్టీదే అధికారం అని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రజలు అందరూ మళ్ళీ కేసీఆర్ వైపు చూస్తున్నారుఅని,అన్నారు,పదేళ్ళ కేసీఆర్ నాయకత్వంలో రైతాంగానికి అన్ని విధాల అండదండలుగా ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి,రైతు భరోసా,జూన్ లో ఇవ్వాల్సింది ఇప్పుడు ఇగో అగో అని బిచ్చేమేసినట్టు కాలయాపన చేస్తూ,పోతున్నారు, స్థానిక సంస్థల ఎన్నికల కోసం,ఈ ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్ళీ ఎమీ ఇవ్వరని అన్నారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ప్రతి గ్రానంనుంచి వందల సంఖ్యలో లబ్దిదారుల పేర్లు, భూమి లేని నిరుపేదలకు పన్నెండు వెలు ఇస్తాం అని మోసం చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కొన్ని ఇస్తున్నారు అని పేర్కొన్నారు.కేసీఆర్ కిట్టు లేదు, ఆడపిల్లల పెళ్ళిలకు తులం బంగారం,కల్యాణలక్ష్మి తో పాటు ఇస్తాం అని మోసం , మహిళలకు ప్రతి నెల 2500 అని మోసం, విద్యార్థినులకు స్కూటీ లు అని మోసం, హాస్టళ్ల లో విద్యార్థులకు వసతులు కల్పించడంలో విఫలం, ఐదు వందల గ్యాస్ సరిగా అమలు కావడం లేదని, సమయానికి బస్సులు ,లేవు, మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ అని కేసీఆర్ హయంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్వీర్యం చేస్తున్నారు, కళాశాలలో లాక్చరర్లు లేక విద్య బోధన కుంటుపడుతున్న 1350 లెక్చరర్లు ఎంపికయిన కూడా పోస్టింగులు ఇవ్వక కాలయాపన చేస్తూ. నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని మోసం చేశారు అని అన్నారు, సాగునీటి ప్రాజెక్టులను కూడా నిర్వీర్యం చేశారు అని అన్నారు, మళ్లి వచ్చే ఐదు సం రాలలో కేసీఆర్ ప్రభుత్వం అధికారం లోకి వస్తుందన్నారు, రానున్న రోజుల్లో మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే జహీరాబాద్ ప్రాంతానికి సాగు నిరు లేక రైతాంగం వర్షం కోసం ఆకాశానికి ఎదురు చూస్తున్నారు అని 600 మీటర్ల ఎత్తులో ఉన్న జహీరాబాద్ ప్రాంతానికి బసవేశ్వర్ ఎత్తిపోతల పథకం తో లక్ష ఎకరాలకు సాగు నీరు అందించి రైతుల కష్టాలు తీర్చాలని కేసీఆర్ ను వెడు కుంటనన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎం వెంకటేశం, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ గ్రామ పార్టీల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణాన్ని సందర్శించిన రాయికోడ్ వైస్ చైర్మన్




రాయికోడ్,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహేంద్ర రెసిడెన్సీ కాలనీలో నూతనంగా నిర్మించబోతున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణాని రాయికోడ్ మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర ఆలయ వైస్ చైర్మన్ భీమన్న ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహేంద్ర రెసిడెన్సి కాలనీలో పోచమ్మ తల్లి ఆలయం నిర్మించడం శుభ పరిణామం అన్నారు. తన వంతు సహకారంగా నూతన ఆలయ నిర్మాణానికి దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో మాట్లాడి నిధులు మాటిచ్చారు.కాలనీ వాసులు భీమన్న ను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మాజీ మార్కెటింగ్ చైర్మన్ శివ, మల్లేష్ బసవరాజ్ అంజయ్య జనార్ధన్ అశోక్ రాములు చంద్రన్న దక్షిణామూర్తి ప్రహ్లాద్ రాములు నాగప్ప సురేష్ దశరథ్ రెడ్డి కిష్టన్న రమేష్ ప్రవీణ్ కుమార్ భూపతి రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ కై పి ఆర్ టి యు టి ఎస్ పోరుబాట



సిర్గాపూర్,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యునైటెడ్ పెన్షన్స్ స్కీమ్ అమలు చేయాలని నిర్ణయాన్ని పి ఆర్ టి యు టి ఎస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.యునైటెడ్ పెన్షన్ స్కీమ్ కు వ్యతిరేకంగా సోమవారం అన్ని మండల కేంద్రాలలో యునైటెడ్ స్కీమ్ ను వ్యతిరేకిస్తూ మండల తహసిల్దారులకు వినతి పత్రం సమర్పించాలని రాష్ట్ర శాఖ నిర్ణయించిన మేరకు నారాయణఖేడ్ రెవెన్యూ డివిజనల్ అధికారి కి యునైటెడ్ పెన్షన్ స్కీంను రద్దుపరిచి ఓల్డ్ పెన్షన్ పునరుద్ధరించాలని నారాయణఖేడ్ పి ఆర్ టి యు టి ఎస్ అర్బన్ మరియు రూరల్ శాఖల ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించడమైనది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కం పాండురంగారెడ్డి, విలేఖర్లతో మాట్లాడుతూ ఎలాంటి రక్షణ లేని యునైటెడ్ పెన్షన్ స్కీమ్ ను కేంద్రం అమలు పరుస్తూ రాష్ట్రాలు కూడా అమలు చేయాలని వచ్చిడి ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంది అనేక షరతులతో కూడిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ ను వ్యతిరేకిస్తున్నట్లు తెలియజేశారు ఒక ఉద్యోగి 30 సంవత్సరాలు తమ కుటుంబాలను త్యాగం చేసి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటే ఆర్థికపరంగా ఎలాంటి రక్షణ లేకపోవడం దురదృష్టకరమని తెలియజేశారు తాము జమ చేసుకున్న డబ్బులను షేర్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేయడం మూలంగా అప్పటి పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదు. ఇలాంటి పెన్షన్స్ అమలు చేయడం వలన పదవీ విరమణ చేసిన ఉద్యోగికి వృద్ధాప్యంలో ఎలాంటి రక్షణ లేకుండా పోతుందని ఓల్డ్ పెన్షన్స్ కి వచ్చే వరకు పి ఆర్ టి యు టి ఎస్ విశ్రమించదని తెలియజేశారు.

## ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను ఉపాధ్యాయులందరికి వర్తింపజేయాలి



రాయికోడ్,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ కు బదులుగా ప్రవేశ పెట్ట దలచిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ యుపిఎస్ లో తెలంగాణ ప్రభుత్వం చేరొద్దని, మేనిఫెస్టో లో చెప్పిన విధంగా ఓపిఎస్ ఓల్డ్ పెన్షన్ స్కీం ను ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ వర్తింప చేయాలని ,కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే యుపిఎస్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్) కు వ్యతిరేకంగా పిఆర్టీయు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాయికోడ్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమం లో రాయికోడ్ పిఆర్టీయు మండల శాఖ అధ్యక్షులు యాదవులు, కార్యవర్గ సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు చేర్యాలలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయమని తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యేకు వినతి పత్రం



చేర్యాల,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వీరభద్ర ఫంక్షన్ హాల్ లో చేర్యాల కౌన్సిలర్ల వీడ్కోలు సమావేశానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వికలాంగుల వేదిక సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అరగొండ మల్లేశం,సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,తెలంగాణ వేదిక సభ్యులంతా కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ కలిసి చేర్యాలలో వికలాంగులకు కమ్యూనిటీ భవనం మంజూరు చేసి నిర్మాణం ను చేపట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షుడు అరగొండ మల్లేశం,ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి

## హెూరా హెూరీ కుస్తీ పోటీలతో ముగిసిన కర్చల్ జాతర

రాయికోడ్,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని కర్చల్ గ్రామ శివారులోని శ్రీ హాజరత్ శానురె ఇమామ్ మరియు శ్రీ హాజరత్ సయ్యద్ యాదుల్ల హుస్సేని జాతర గత 5రోజుల నుండి జరిగింది.చివరి రోజైన సోమవారం నాడు కుస్తీ పోటీలతో ముగిసింది. ఈ కుస్తీ పోటీలకు మహారాష్ట్ర, కర్ణాటక సహా చుట్టు పక్కల రాష్ట్రాల నుండి మల్ల యోధులు వచ్చి పోటీలలో పాల్గొన్నారు. చివరి కుస్తీ పోటీలో గెలిచిన వారికి 5తులాల వెండి కడియంను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల బాబు ప్రదానం చేశారు.. ఈ కార్యక్రమంలో వీరభద్రశ్వర ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ నర్సిములు,రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫిక్ మియా,వినయ్ గౌడ్, బాబాగౌడ్,మాజీ మార్కెట్ కమిటీ



చైర్మన్ యేసయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహంకాళి, రొడ్డ శ్రీనివాస్ పటేల్,ఏడాకుల పల్లి మోహన్, గంజి విట్టల్, శివకుమార్, రవికుమార్ పాటిల్, నజీర్, గోరెమియా, సాంగుపేట మల్లయ్య,అంజి,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి



### - ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక

సంగారెడ్డి,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : విద్యార్థులచే పని చేయిస్తున్నారనే నెపంతో ఎం పిపి ఎస్ ఏపీహెచ్ కాలనీ సంగారెడ్డి నందు పనిచేస్తున్న ఉపాధ్యాయులు సిహెచ్. నాగమణి, జి.మంజుల, ఎం.శారద లను ప్రాథమిక విచారణ లేకుండా సస్పెండ్ చేయడం అన్యాయం. ఆ ఉపాధ్యాయులను వెంటనే సర్వీసులోకి తీసుకోవాలని వారిపై వేసిన వేటును ఎత్తివేయాలనిసోమవారం సంగారెడ్డి జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక జె ఏ సీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ని కలెక్టరేట్ సంగారెడ్డిలో కలవడం జరిగింది. జెండా వందనం ముందు రోజు పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి శుభ్రం చేసుకునే ప్రక్రియ లో భాగంగా అది జరిగిందని, ఉపాధ్యాయులు వారి ఉద్దేశపూర్వకంగా విద్యార్థులతో పని చేయించలేదని తెలిపారు. అన్యాయంగా సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. దానికి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పరిశీలిస్తామన్నారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఉన్నది, పిల్లలకు నష్టం జరగకుండా ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఈ అన్యాయాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు పి ఆర్ టీ యు టీ ఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.మాణయ్య, ఎ.ప్రభు, ఎస్ టీ యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్, యు టీ ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్, సాయిలు,టీ పి టీ ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.సోమశేఖర్, ఎ.రాంచందర్,టిఫి యు ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి, అడివప్ప, ఎస్సి ఎస్టీ సంఘ అధ్యక్షులు దుర్గయ్య, రాష్ట్ర కోశాధికారి తుకారాం, జి టీ ఏ అధ్యక్షులు వెంకటేశ్ పి ఆర్ టీ యు ఎస్ సంగారెడ్డి మండల (అర్బన్, రూరల్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటకిషన్, విజయభాస్కర్, యం.మోహన్, శ్రీనివాస్ టీపీటీఫ్ నాయకులు కె.రాజిరెడ్డి, ఫైజల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కార్మిక భవన్‌లో జనవరి 31న మహాసభ



ఉమ్మడి వరంగల్ జిల్లా,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : జనవరి 31న హైదరాబాద్ కార్మిక భవన్‌లో కార్మిక సమస్యలపై మహాసభ జరగనుంది. ధర్మసాగర్ మండలంలోని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బీఎన్‌ఆర్కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మల్లక్కల్లి గ్రామ అధ్యక్షుడు గిన్నారపు రవి ఆధ్వర్యంలో కరపత్రాలు, పోస్టర్లు విడుదల చేశారు. మహాసభ నిర్వహణకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తూ, కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని మహేందర్ పేర్కొన్నారు. గత పది సంవత్సరాల్లో కార్మిక శాఖ నిధులను ఇతర శాఖలకు మళ్లించడం వల్ల పథకాల అమలులో జాప్యం జరుగుతోందని, నిధుల కొరత వల్ల దరఖాస్తుదారులకు నిధులు అందడంలో సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. దళారుల ద్వారా వచ్చిన దరఖాస్తులకు మాత్రమే నిధులు మంజూరు కావడం అన్యాయమని, నిజమైన కార్మికుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాక, కార్మిక సంక్షేమాన్ని ఎల్‌ఐసీకి అప్పజెప్పడం వంటి నిర్ణయాలు పేద కార్మిక కుటుంబాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిన్నారపు రవి, బైరపక కుమార్, సింగారపు సతీష్, తటికాయల శంకర్, కుక్కల సదీ, తటికాయల వెంకటస్వామి, ఓదెల రాజు, బైరపాక ఇమ్మనియలు, తటికాయల యాదగిరి, రమేష్, రాజు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ జిల్లా యువజన కార్యదర్శి గా నరేష్ పాటిల్



జహీరాబాద్,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : వీరశైవ లింగాయత్ జిల్లా యువజన కార్యదర్శి గా నరేష్ పాటిల్ ను ఎన్నుకున్నారు. సంగారెడ్డి లో జరిగిన వీరశైవ లింగా యుత్ జిల్లా సమావేశంలో జరిగిన సమావేశం లో నరేష్ పాటిల్ ను సంగారెడ్డి జిల్లా యువజన కార్యదరి గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు. ఇప్పుపల్లి నర్సిములు,యువజన అధ్యక్షులు. మల్లికార్జున కార్యనిర్వాహ అధ్యక్షులు ప్రశాంత్ పాటిల్ లకు మరియు జిల్లా కార్యవర్గనికి ప్రతేక ధన్యవాదాలు తెలియజేసిన నరేష్ పాటిల్

# రైతు కూలీలకు కాంగ్రెస్ సర్కార్ ధోకా చేయడం సరికాదు




జహీరాబాద్,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు నిన్న ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో మున్సిపాలిటీలో ఉన్న రైతు కూలీలను పరిగణలోకి తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బి.ఆర్.ఎస్ పట్టణ నాయకులు పత్రిక ప్రకటనలో వెల్లడించారు. గ్రామాల్లో భూమి లేని రైతు1280 కూలీలకు ఏటా రూ.12 వేలు చెల్లించేలా పథకం రూపొందించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం. పట్టణంలోని వ్యవసాయ కూలీలను విస్మరించి కేవలం గ్రామాల్లోని వ్యవసాయ కూలీలను మాత్రమే ఈ పథకానికి అర్హులుగా గుర్తించడం మోసం చేయడమే అన్నారు..తెలంగాణ రాష్ట్రంలోని 129 మున్సిపాలిటీల్లో 8 లక్షల మందికి పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారని, కూలీలు ఎక్కడున్నా కూలీలేనని, పట్టణాలలో మున్సిపాలిటీలో ఉన్న రైతు కూలీలను కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో తీసుకురావాలని డిమాండ్ చేశారు..జహీరాబాద్ మున్సిపాలిటీలో విలీన గ్రామాలైన రంజోల్ ,పస్తాపూర్ , అల్లిపూర్, చిన్న హైదరాబాద్ , హొతీ గ్రామాలలో 1280 మంది కూలీలు ఉపాధి హామీ పథకం కింద పని చేశారని తెలియజేశారు... ఇప్పుడు కూడా వీరు వ్యవసాయ పొలాలలో ప్రతిరోజు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు... పాత జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో నివాసముండే సుమారు 1500 మంది వరకు భూమిలేని కూలీలు ప్రతిరోజు పట్టణానికి ఆనుకొని ఉన్న వ్యవసాయ భూములలో కూలీలుగా పనిచేస్తున్నారు వీరందరికీ కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు..పత్రిక సమావేశంలో బి ఆర్ వేయండి పార్టీ సీనియర్ నాయకుడు నామారవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు సత్యం ముదిరాజ్, వెంకటేశం గుప్తా, టేక్మాల్ గణేష్, నరసింహారెడ్డి, కళ్లెం చంద్రయ్య , చిన్న మర్రి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ చారి, కిషన్



నారాయణఖేడ్,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : గణతంత్ర వేడుకలో మొదటి బహుమతి ఎంపీ ,మరియు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకోవడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ చారి, బి కిషన్ అన్నారు. ఆదివారం నిర్వహించిన తాసిల్దార్ మైదానంలో గణతంత్ర వేడుకల్లో భాగంగా నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్,నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి చేతుల మీద అందుకున్నారు. అనంతరం కళాశాల కరస్పాండ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన మార్చ్ ఫస్ట్ మన విద్యార్థులు ఎన్నికవ్వడం చాలా సంతోషకర విషయమని అన్నారు. విద్యార్థులు క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని అన్నారు. అలాగే ఇంకా కష్టపడి ఎన్నో బహుమతులు తెచ్చి మీ తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరేష్ కుమార్ చారి, బి కిషన్, పిటి వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పివిఆర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



సదాశివపేట,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : పట్టణంలో గల ఏడవ వార్డులో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దాపూర్ లో పివిఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంటు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆయన చేతుల మీదుగా ఇరుజట్ల ముందు టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విష్ణువర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆటలోనైనా గెలుపు ఓటములు సహజమే నన్నారు. ఈ టోర్నమెంట్లో ఆరు జట్లు పాల్గొనగా ఇందులో శేఖర్ 11 టీము విజేతగా నిలిచింది. గెలిచిన జట్టుకు విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు మచ్చేందర్, ఎండి అయుబు పాషా, మంగలి సుభాష్,ఎండి నయీమ్, గోపాల్, నిక్కీ, అంజిరెడ్డి, చిన్న, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలు చేస్తాం

- సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యుడు వీరయ్య




సంగారెడ్డి,జనవరి 28 ( పెన్ గన్ న్యూస్ ) : రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రాష్ట్ర మహాస భలో చర్చించి పలు కీలక అంశాలపై తీర్మానాలను ఆమో దించామని సిపిఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీర య్య తెలిపారు. సోమవారం సంగారెడ్డిలోని మల్లు స్వరా జ్యం ప్రాంగణంలో ఈ నెల 25: 28 తేదీలలో జరుగుతున్న రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా మీడియా పాయింట్ లో చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాలుగు రోజులపాటు జరుగుతున్న రాష్ట్ర మహాసభలో రాష్ట్రంలోని వివిధ ప్రధాన అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. చర్చించిన అంశాలపై మహాసభలో తీర్మాలను ఆమోదించిన ట్టు పేర్కొన్నారు. దేశ ప్రజలకు అన్నం పెట్టెందుకు రైతాం గం పండిస్తున్న పంటలకు కనీసం మద్దతు ధర కల్పిం చేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానం చేసినట్టు పేర్కొన్నారు. రైతులు పండిం చిన పంటలకు కనీస కనీస మద్దతు ధర చట్టం కోసం రైతాంగం దేశవ్యాప్తంగా పోరాడుతున్న పరిస్థితి వచ్చింద న్నారు. ఎన్నికల ముందు ప్రధాని మోడీ కనీసం మద్దతు ధర చట్టం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేశారని విమర్శించారు. ఆరు పంటలకు బోనస్ ఇస్తామని, నాలుగు పంటలకు కనీసం మద్దతు ధర కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతాంగ సమస్యలను పక్కన పెట్టిందని ఆరోపించారు. కనీస వేతనాలను పెంచితే ప్రభుత్వానికి పైసా ఖర్చు ఉండదని అయినా పెట్టుబడుదా రులు, కార్పొరేటర్ సంస్థల లాభాల కోసం కార్మికుల కనీస వేతనాలు పెంచేందుకు సిద్ధపడటం లేదని విమర్శించారు. 73 షెడ్యూల్ ఇండస్ట్రీలకు కనీస వేతనాల ముసాయి విడుదల చేసి రూ.11వేలు ఇస్తే సరిపోతుందని రాష్ట్ర ప్రభు త్వం చెప్పడం సరికాదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐక్యపోరాటాలు నిర్వహించేం దుకు కార్యాచరణను మహాసభలో ఖరారు చేయనున్నట్లు పేర్కొన్నారు. సొంతిల్లు.. ఆత్మగౌరవ సమస్య.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి పేదలకు సొంత ఇల్లు ఆత్మగౌరవ సమస్యగా ఉంటుం దని తెలిపారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ఒకేలా ఉన్నా యని ఆరోపించారు. వివరిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పి రాష్ట్రంలో ఏ పేదలకు కూడా ఇళ్ల కేటాయింపు జరగ లేదన్నారు. బీఆర్ఎస్ నియంతృత ప్రభుత్వం అనుకోని కాంగ్రెస్ కు ఓట్లు వేసిన ప్రజలకు ఈ ప్రభుత్వం కూడా తీరని అన్యాయమే చేస్తుందన్నారు. సిపిఎం పోరాటాలు ఫలితంగా సీఎం రేవంత్ రెడ్డి జనవరి 26 రిపబ్లిక్ డే సంద ర్భంగా రాష్ట్రంలోని 11 నియోజకవర్గాల్లో నియోజకవర్గాని కి 3బీ500 ఇళ్లు మంజూరు మంజూరు చేస్తామని ప్రకటిం చారన్నారు. ఎన్నికల ముందు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఐదు లక్షలు ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. సమావేశంలో సిపిఐ (ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, రాష్ట్ర కమి టీ సభ్యులు ఎం. అడివయ్య తదితరులు పాల్గొన్నారు.